క్లుప్తంగా

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



సాక్షి నెట్‌వర్క్ : నులి పురుగుల నిరూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను గురువారం పంపిణీ చేశారు.

తల్లిపాల వారోత్సవాలు



మరిపెడ రూరల్ : మండలంలోని బీచరాజుపల్లి సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడారు. తల్లిపాలు అమృతంతో సమానమని చెప్పారు. తల్లిపాలతోనే శిశువుకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూపరాణి, కమల, విజయ, అరుణ, ఏఎన్‌ఎం స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

కురవి/గూడూరు/పెద్దవంగర : జిల్లాలోని కురవి, గూడూరు, పెద్దవంగర మండలాల్లో జీపీ కార్మికుల సమ్మె గురువారం కొనసాగింది. పెద్దవంగరలో సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కురవిలో సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య సంఘీభావం తెలిపారు.

సామాజిక సేవలు చేపట్టాలి



తొర్రూరు రూరల్ : ప్రతిఒక్కరూ సామాజిక సేవలు అందించాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనర్సింహారావు, రీజియన్ చైర్మన్ డాక్టర్ వి.శారద కోరారు. లయన్స్ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మాటేడు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు గురువారం మధ్యాహ్న భోజనానికి అవసరమైన వాటర్ క్యాన్లు, మగ్గులు, గ్లాసులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుమాధవ్‌రెడ్డి, టీచర్స్ క్లబ్ ప్రతినిధులు రాయిపెల్లి యాకయ్య, యాదవరెడ్డి, ఎద్దు వెంకన్న, తోట రమేష్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం



తొర్రూరు : చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా తాను కృషి చేస్తున్నట్లు మండల కేంద్రానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ మునుకుంట్ల రమేష్ తెలిపారు. ఏపీలోని మంగళగిరిలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చేనేత సదస్సులో రమేష్‌తోపాటు డబ్ల్యూడబ్ల్యూఓ చైర్మన్ అంజన్ కర్నాటి, అడ్డగట్ల రాజ్‌కుమార్‌లను తొర్రూరు పద్మశాలీ ప్రతినిధులు పెండెం రమేష్, వేముల భార్గవ సత్కరించారు. ఈ సందర్భంగా మునుకుంట్ల రమేష్ మాట్లాడారు. తాను 30 ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగం చేసి రాజీనామా చేసి చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నట్టు తెలిపారు.

వీధి కుక్క దాడిలో బాలుడికి గాయాలు

చిన్నగూడూరు : వీధి కుక్క దాడిలో బాలుడికి గాయాలైన ఘటన మండలంలోని ఉగ్గంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. ఉగ్గంపల్లికి చెందిన గంగరబోయిన యాకన్న కొడుకు యశ్వంత్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా వీధి కుక్క దాడి చేసింది. స్థానికులు బాలుడిని పీహెచ్‌సీకి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

6న 'దేశెట్టి' సంతాప సభ

బయ్యారం : ఈనెల 6న జిల్లా కేంద్రంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దేశెట్టి రామచంద్రయ్య సంతాప సభ నిర్వహిస్తామని ఆ పార్టీ సబ్ డివిజన్ కమిటీ నాయకుడు మోకాళ్ల మురళీకృష్ణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో సంతాప సభ పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణ, పద్మ, నాగేశ్వర్‌రావు, ఐలమ్మ, కోటమ్మ, భిక్షం, భద్రయ్య పాల్గొన్నారు.



డోర్నకల్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



మరిపెడలో..

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

మహబూబాబాద్ : సీఎం కేసీఆర్‌ను రైతు పక్షపాతిగా బీఆర్‌ఎస్ నేతలు అభివర్ణించారు. రైతు రుణమాఫీ అమలుకు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



తొర్రూరులో



మహబూబాబాద్‌లో..



గార్ల : బాణసంచా పేల్చుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



దంతాలపల్లిలో..

కాంగ్రెస్ పోరాట ఫలితంగానే రుణమాఫీ

కేసముద్రం : కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ అమలు చేస్తోందని టీపీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈనెల 8న బ్యాంకుల ఎదుట రుణమాఫీ కోసం రైతులు ధర్నాలు చేయాలని పిలుపునివ్వడంతో భయపడి సీఎం కేసీఆర్ రుణమాఫీ చేస్తామని ప్రకటించారని తెలిపారు. సమావేశంలో కేసముద్రం సొసైటీ వైస్‌చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ బండారి వెంకన్న, బండారు దయాకర్, ధన్నసరి ఎంపీటీసీ బాలునాయక్, సబ్‌స్టేషన్ తండా జీపీ సర్పంచ్ గుగులోతు వెంకన్న, ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, పాలెపాక నాగరాజు, రావుల మురళీ, రఫీ ఖాన్, చిదురాల వసంతరావు, సుధాకర్, మాసాడి శ్రీను, బైరు వెంకన్న, విక్కి, కల్లెం శ్రీను, గణేష్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ : కాంగ్రెస్ చేసిన పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ అమలు చేస్తోందని ఆ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కాలా సుమేర్ చంద్‌జైన్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా రుణమాఫీ చేయకపోవడంపై పార్టీ ఆధ్వర్యంలో పోరాడినట్టు తెలిపారు. రైతు రుణమాఫీ అమలును కాంగ్రెస్ పార్టీ విజయంగా ఆయన అభివర్ణించారు.

డోర్నకల్ యువతికి ప్రతిష్టాత్మక అవార్డు



అవార్డు అందుకుంటున్న హిమవర్షి

డోర్నకల్ : మండల కేంద్రానికి చెందిన పర్లి హిమవర్ష ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జొన్నకూటి శాంతకుమారి– రిటైర్డ్ సైనికోద్యోగి ఇమ్మానియల్ దంపతుల కుమార్తె హిమవర్షి హరియాణాలోని గుర్గావ్‌లోని జీడీ గొయాంక యూనివర్సిటీలో వ్యవసాయ శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. ఆమె సేంద్రియ వ్యవసాయ విధానాలతో కలిగే ప్రయోజనాలపై పరిశోధనలు చేస్తూ రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించి రాజస్థాన్‌లోని జైపూర్‌లోని సురేష్ జ్ఞాన్ విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేసింది. నీతి ఆయోగ్ సహకారంతో భవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ బోర్డ్ డాక్టర్ అర్చనా శర్మ, భవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నిషా మాతుర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌పాల్ చేతుల మీదుగా హిమవర్షి బుధవారం అవార్డు అందుకున్నారు. తెలంగాణ నుంచి అవార్డు అందుకున్న ఏకైక శాస్త్రవేత్తగా హిమవర్షి గుర్తింపు పొందారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



నిరసన తెలుపుతున్న నాయకులు

నెహ్రూ సెంటర్ : నిత్యావసర సరుకుల, కూరగాయల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మీ అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబలక్ష్మీ మాట్లాడారు. నిత్యావసర సరుకుల, కూరగాయల ధరలు సామాన్యులకు అందుబాటులో లేని దుస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. వంద రోజుల్లో ధరలను అదుపు చేస్తామని ఊదరగొట్టి తదనంతరం విస్మరించారంటూ ప్రధాని మోడీ వైఖరిని ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా నిత్యావసర సరుకులన్నిటి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోజు పద్మ, గంగ, సమ్మక్క, సైదా, మంగ్తు, లలిత తదితరులు పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు : మహబూబాబాద్ మండలానికి చెందిన భూక్య నరేష్, సురేష్, నూకల శ్రీకాంత్ 25 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని బొలేరోలో తరలిస్తుండగా నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకుని వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఇనుగుర్తి మండలంలోని మిట్యాతండాకు చెందిన రైతు గుగులోతు శంకర్ మృతి చెందిన కేసులో అతడి భార్య దీప ఫిర్యాదు మేరకు అదే తండాకు చెందిన గుగులోతు జగన్, రామోజీలపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని సోంక్రియ తండాకు చెందిన భూక్య నాగరాజు అదృశ్యమైన ఘటనలో ఆయన భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు టౌన్ సీఐ వై.సతీష్ గురువారం తెలిపారు.

డబ్బులు మాయం

జిల్లా కేంద్రంలోని పత్తిపాకకు చెందిన మెకానిక్ పెంద్ర నరేష్ ఫోన్ పే నుంచి గతేడాది ఏప్రిల్ 28న రూ.5 వేలు కట్ అవ్వగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

ఖమ్మం రూరల్: ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాలకు చెందిన నూనావత్ రాజు(42) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రాముతండాకు చెందిన రాజు తీర్థాలలో ఉంటున్నాడు. అతడు ఈనెల 1న పురుగుల మందు తాగాడు. అతడ్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా గురువారం మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ చెప్పారు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

మహబూబాబాద్ రూరల్ : పెన్సిల్ బాక్సులు ప్యాకింగ్ చేసే ఉద్యోగం ఇప్పిస్తామని రూ.20 వేలు తీసుకుని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మోసం చేయగా ఆర్తినగర్‌కు చెందిన ఆరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ వై.సతీష్ తెలిపారు.

'తొలి మెట్టు'కు నిధులు కేటాయించాలి

దంతాలపల్లి : తొలి మెట్టు శిక్షణ కార్యక్రమానికి వెంటనే నిధులు కేటాయించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, దాట్ల, గున్నేపల్లి పాఠశాలల్లో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

సాగులో సస్యరక్షణ చర్యలు మేలు



పెసర పంటను పరిశీలిస్తున్న అధికారులు

● కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి

మరిపెడ రూరల్ : అధిక వర్షాభావ పరిస్థితుల్లో దెబ్బతిన్న పొలాల్లో సాగు చేసే క్రమంలో సస్యరక్షణ చర్యలు చేపడితే మేలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మాలతి, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ తెలిపారు. మండలంలోని నీలికుర్తి, పర్కజలతండాల్లో రైతులు సాగు చేసిన పత్తి, పెసర, వరి పంటలతోపాటు వెదజల్లే పద్ధతిలో చేపట్టిన వరి సాగును గురువారం వారు పరిశీలించారు. పచ్చిరొట్ట ఎరువైన పెసర పంట దున్నకంతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. వరి నాటులో పాటించాల్సిన మెళకువలను వివరించారు. ప్రస్తుతం పత్తి పంటల్లో దీపపు పురుగు, తెల్లదోమ ఆశిస్తున్న క్రమంలో నివారణకోసం ఉలాల 0.2 గ్రాములకు లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ వీరసింగ్, పర్కజలతండ సర్పంచ్ కమిలి లాలు, ఎస్‌ఎంఎస్‌లు కిషోర్, క్రాంతి, రాంబాబు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి



మాట్లాడుతున్న డీపీఎం నళిని

గూడూరు : మహిళలు ఆర్థిక, ఇతర అన్ని రంగాల్లో ఎదగాలని ఐకేపీ డీపీఎం నళిని, ఎంపీడీఓ రోజారాణి కోరారు. మండల కేంద్రంలోని ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం నిర్వహించిన 10వ వార్షికోత్సవ మహాసభలో వారు మాట్లాడారు. మహిళా సంఘాల ద్వారా తీసుకునే రుణాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అనంతరం సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా మచ్చర్ల గ్రామానికి చెందిన జోగ కౌసల్య, ఉపాధ్యక్షురాలుగా భూపతిపేటకు చెందిన మన్నెం సౌజన్య, కార్యదర్శిగా మర్రిమిట్టకు చెందిన గండమల్ల చైతన్య, సహాయ కార్యదర్శిగా ఊట్లకు చెందిన లింగాల మమత, కోశాధికారిగా బొల్లెపల్లికి చెందిన వాసం రేణుక ఎన్నికయ్యారు. తొలుత మహిళలకు పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐపీ ఏపీఎం రవీందర్, డీసీసీబీ మేనేజర్ చైతన్య, డీఎం చారి, తదితరులు పాల్గొన్నారు.

బోధనలో మెళకువలు పాటించాలి

దంతాలపల్లి : ఉపాధ్యాయులు విద్యాబోధనలో మెళకువలు పాటించాలని వృత్త్యంతర ఉపాధ్యాయ శిక్షణ రాష్ట్ర పరిశీలకుడు శ్రీచక్రవర్తుల శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో గురువారం చేపట్టిన రెండో రోజు ఉపాధ్యాయ శిక్షణను ఆయన సందర్శించి పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్ : మండలంలోని శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ పూల్‌చంద్ సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యాబోధనలో పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని చెప్పారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ పసునూటి జనార్ధన్, అబ్జర్వర్ పి.యాదగిరి, ఆర్పీలు మంగు, నాగార్జున పాల్గొన్నారు.

'రియల్టర్'పై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న రమేష్‌నాయక్

మహబూబాబాద్ రూరల్ : ప్రజలను, ఏజెంట్లను మోసగిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ కోరారు. మండలంలోని దామ్యతండా జీపీ పరిధిలోని వెంచర్‌లో గురువారం ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనునాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు రమేష్ నాయక్, పూసపల్లి రాజారాములు, చైతన్యరెడ్డి, సింగం వెంకన్న, మల్లికార్జున్, సైదులు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



పూజ చేస్తున్న సీతారాంరెడ్డి హమేంద్రాదేవి

మహబూబాబాద్ రూరల్ : స్థానిక మున్సిపాల్టీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో కొత్తగా ప్రతిష్టించిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి బ్రహ్మశ్రీ తాటిపాముల దుర్గాప్రసాద్, సహ అర్చకుల ఆధ్వర్యంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త నామిరెడ్డి సంయుక్త కుటుంబ ట్రస్ట్ చైర్మన్ నామిరెడ్డి సీతారాంరెడ్డి హమేంద్రాదేవి, ట్రస్ట్ సభ్యులు, ఎన్‌ఆర్‌ఐ నామిరెడ్డి హరీశ్రెడ్డి, శ్వేత, లక్ష్మారెడ్డి, సింగంశెట్టి బాబురావు, నర్సయ్య, కాసోజు బ్రహ్మచారి, కౌశిక్ శర్మ పాల్గొన్నారు.

గ్రామసభలు లేకుండా తీర్మానాలు చేయొద్దు

బయ్యారం : ఏజెన్సీ పరిధిలోని మద్యం షాపు టెండర్ల కోసం గ్రామసభలు నిర్వహించకుండా తీర్మానాలు ఇవ్వొద్దని గ్రామ పంచాయతీ పాలకవర్గాలను తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బయ్యారం, జగ్గుతండా పంచాయతీల పరిధిలో పీసా చట్టం ప్రకారం సభలు నిర్వహించకుండా తీర్మానాలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు నరేష్, శ్రీను, కిషిందర్, సుధీర్, నరేందర్, రాంబాబు, జంపయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జిల్లాపై సీఎం ఔదార్యం



మహబూబాబాద్ : జిల్లా పట్ల సీఎం కేసీఆర్ ఔదార్యం చాటుతున్నారని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. జిల్లాకు హార్టికల్చర్ డిగ్రీ కాలేజ్ మంజూరీ, రైతులకు రుణమాఫీ అమలు నేపథ్యంలో సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హైదరాబాద్‌లో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు హార్టికల్చర్ డిగ్రీ కాలేజ్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

చెత్త సేకరణలో సర్పంచ్ భర్త చొరవ



మహబూబాబాద్ రూరల్ : మండలంలోని వేమునూరు గ్రామంలో సర్పంచ్ మేడి శారద భర్త వెంకన్న గురువారం చొరవ తీసుకుని ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరించారు. ప్రజల ఇళ్ల ముందు చెత్త పేరుకుపోకుండా సేకరించినట్లు ఆయన తెలిపారు.

రౌడీయిజాన్ని సహించేది లేదు

బయ్యారం : రౌడీయిజాన్ని సహించేది లేదని సీఐ బాబురావు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీలకు ఆయన కౌన్సిలింగ్ చేశారు. శాంతిభద్రతలకు, ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ పాల్గొన్నారు.

హాస్టల్‌లో కేవీపీఎస్ సర్వే

మహబూబాబాద్ అర్బన్ : ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి డి.రామ్మూర్తి మాట్లాడారు. విద్యార్థుల అన్ని సమస్యలనూ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు మందుల మహేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

పెద్దవంగర : మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి యాకయ్య, పిండి శ్రీనివాస్ కుటుంబాలకు స్థానిక 'చేయూత' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం రూ.10 వేల చొప్పున సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాలను పరామర్శించారు. కోటగిరి కుమార్ గౌడ్, శనిగరం వెంటేశ్వర్లు, ప్రశాంత్ పాల్గొన్నారు.

నర్సింహులపేట : మండల కేంద్రానికి చెందిన మర్రి ఉమేష్ ఇటీవల మృతి చెందగా అతడితో కలిసి 2009–10 పదో తరగతి స్నేహితులు బాధిత కుటుంబానికి గురువారం రూ.10 వేల నగదుతోపాటు 2 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఉపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉమేష్ స్నేహితులు మందుల యాకూబ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై అవగాహన

కురవి : ఈజీఎస్ కింద మండలంలోని గుండ్రాతిమడుగు (విలేజ్)లోని రైతువేదికలో పండ్ల తోటల పెంపకంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి ప్రసాద్, ఏఈఓ రమేష్, క్లస్టర్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నిరసనను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : సాధారణ భవిష్య నిధిపై ఆంక్షలను తొలగించి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రేపు (శనివారం) జెడ్పీ కార్యాలయం ఎదుట తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా స్కూల్‌లో ఉపాధ్యాయులకు గురువారం నిర్వహించిన ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, నాయకులు గోవర్ధన్, సరిరాం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

తొర్రూరు రూరల్ : మండలంలోని హరిపిరాల గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ 2022 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులు సమకూర్చిన క్రీడా దుస్తులను హెచ్‌ఎం మిట్టకోల రవి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని హెచ్‌ఎం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకరాచారి, శ్రీనివాస్, రమేష్, రాజేశ్వర్, సంపత్, చంద్రప్రకాష్, మహేందర్ పాల్గొన్నారు.

ఎరుకల సంఘం మండల కమిటీ ఎన్నిక

నర్సింహులపేట : ఎరుకల సంఘం మహిళా విభాగం మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ మాట్లాడారు. అధ్యక్షురాలిగా దాసరి త్రివేణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు స్వరూప, లలిత, స్వప్న, సమత, ఎల్లమ్మ, వెంకటమ్మ, కమిటీ మండల అధ్యక్షుడు సాంబయ్య, వెంకటయ్య, రాములు, భిక్షం, ఉపేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులో నిర్లక్ష్యం



మాట్లాడుతున్న రైతులు

కురవి : మండలంలోని నేరడ గ్రామ శివారులోని చెరువుముందుతండా పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని సమాచారం ఇచ్చినా అధికారులు మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోయారు. సదరు ట్రాన్స్‌పార్మర్ వద్ద రైతులు మీడియాతో గురువారం మాట్లాడారు. ఇప్పటికే వరినాట్లు వేసుకున్నామని, వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు రెడ్యా, భుక్యా రాజు, రంగ్య, ఆలు, గోల్యా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.